ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.26.03.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ నేరంగా మారిన ఆన్లైన్ బెట్టింగ్ ను అరికట్టడానికి, నిషేధించడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కమిషన్లు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ సభ్యుడు తారక రామారావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలు ఈరోజు శాసనసభలో గందరగోళం సృష్టించాయి.

3. భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం కూలిపోయిన దుర్ఘటనలో కనీసం ఆరుగురు చనిపోయినట్లు భావిస్తున్నారు.

4. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ మేర పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

**CM-SIT:**

అంతర్జాతీయ నేరంగా మారిన ఆన్లైన్ బెట్టింగ్ ను అరికట్టడానికి, నిషేధించడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తా మని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనసభలో ఈరోజు ఈ విషయం తెలియజేస్తూ ముఖ్యమంత్రి... ఆన్లైన్ బెట్టింగ్, రమ్మీ, గుట్కా వినియోగంపై కఠిన చర్య తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటువంటి నేరాల శిక్షలను కూడా

పెంచవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ నేరాలతో సంబంధం ఉన్నవారు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

**S/B … REVANTH**

DESK

**LS-VAISHANV:**

సమాచార, సాంకేతిక పరిజ్ఞాన నిబంధనల కింద 1,410 గేమింగ్ సైట్లను ప్రభుత్వం బ్లాక్ చేసిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. భారత సైబర్ నేరాల సమన్వయ కేంద్రం ఫిర్యాదు మేరకు ఈ గేమింగ్ సైట్లను బ్లాక్ చేసినట్లు లోక్ సభలో ఈరోజు అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా ఆయన తెలియజేశారు. గాంబ్లింగ్ , బెట్టింగ్ లు రాష్ట్రాల జాబితాలో ఉన్నందువల్ల వాటి నియంత్రణకు సంబంధించి చట్టాలను రూపొందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని మంత్రి తెలియజేశారు.

**S/B … VAISHNAV**

NSD

**ASSEMBLY-WALKOUT:**

రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కమిషన్లు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ సభ్యుడు తారక రామారావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలు ఈరోజు గందరగోళం సృష్టించాయి. సభలో తీవ్రమైన వాగ్వివాదాలు నెలకొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లు కాంగ్రెస్ నాయకుల కు 30% కమిషన్లు చెల్లిస్తున్నారని తారక రామారావు ఆరోపించారు. ఆయన వ్యాఖ్యల పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , అధికారపక్ష సభ్యులు , ఇతర సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. తారక రామారావు తన ఆరోపణలను రుజువు చేసుకోవాలని లేదంటే సభకు క్షమాపణ చెప్పాలని ఉప ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. అనంతరం శాసనసభ రికార్డుల నుంచి తారక రామారావు వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలియజేశారు. ఇందుకు నిరసనగా BRS సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

MSL

**ASSEMBLY-BHUBHARATI:**

ధరణి చట్టాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దాని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పథకాన్ని తెచ్చిందని ఆయన ఈరోజు శాసనసభలో తెలియజేశారు. భూ భారతి పోర్టల్ పై జరిగిన చర్చలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాటంలో పుట్టిన భావజాలం అని, అదే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు భూమిపై హక్కులు కల్పిస్తుందని చెప్పారు. ఒక్క సంతకంతో భూమి హక్కులను హరించే ధరణి చట్టాన్ని తొలగించి దాని స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. విస్తృత సంప్రదింపుల అనంతరం ఈ నూతన చట్టాన్ని రూపొందించామని , శాస్త్రీయ పద్ధతిలో ప్రజల ఆశయాలను ప్రతిఫలించే విధంగా అమలు చేస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.
MSL

**UTTAM-ASSEMBLY:**

మేడిగడ్డ బ్యారేజికి సంబంధించిన నిఘా దర్యాప్తు నివేదిక అందిందని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో ఈరోజు ఆయన మాట్లాడుతూ... జాతీయ ఆనకట్ట భద్రతా సాధికార సంస్థ తుది నివేదిక అందాక మరమ్మత్తులపై మరింత దృష్టి సారిస్తామన్నారు. కాళేశ్వరం బ్యారేజి డిజైన్, నిర్మాణం, నిర్వహణలో అనేక లోపాలున్నాయన్నారు. SLBC సొరంగ ప్రమాదం దురదృష్టవశాత్తు జరిగిందని, ప్రపంచ శ్రేణి నిపుణులతో సహాయక రక్షణ పనులు చేపట్టినట్లు చెప్పారు.

**DESK**

**COLLAPSED:**

భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం కూలిపోయిన దుర్ఘటనలో ఆరుగురు చనిపోయినట్లు భావిస్తున్నారు. సూపర్ బజార్ సెంటర్ సమీపంలో ఉన్న ఈ భవనం ఆరు అంతస్థులు స్లాబ్ పూర్తి చేసుకుంది. కానీ అసంపూర్ణంగా ఉంది. ఈ మధ్యాహ్నం అకస్మాత్తుగా

కూలిపోయింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ రక్షణ పనులు చేపట్టారు. శిథిలాలను తొలగించే పనులు కొనసాగుతున్నాయి. అయితే మృతుల సంఖ్యపై ఒక అధికారిక ప్రకటన ఇంకా వెలువడవలసి ఉంది.

**PTC, BKGM**

**CM-BY ELECTIONS:**

రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభలో ఈరోజు ఆయన మాట్లాడుతూ... ఫిరాయింపు దారులకు బీఆర్ఎస్ పార్టీ మంత్రి పదవులు కట్టబెట్టిందని, తమ పార్టీలో పిరాయించిన వారికి ఎటువంటి పదవులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

**DESK**

**DMHO:**

జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ అజ్మ నాజ్ గర్భిణి స్త్రీలను ప్రైవేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నారని విచారణలో తేలడంతో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి కుమార్ వల్లూరు డిఎంహెచ్వో ను ఆదేశించారు. దౌలతాబాద్, మల్చల్మా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు డాక్టర్లకు సంజాయిషి నోటీసు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**PTC, SR**

**<u>WEATHER:</u>**

రానున్న ఏడు రోజుల  పాటు తెలంగాణలో పొడి వాతావరణం నెలకొంటుందని వాతావరణ కేంద్రం ఈరోజు తెలియజేసింది. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే అవకాశం ఉన్నట్లు కూడా వాతావరణ కేంద్రం వెల్లడించింది..

PN

**KTR-CASE:**

నకిరేకల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ రజిత, శ్రీనివాస్ అనే ఒక వ్యక్తి వేర్వేరుగా ఇచ్చిన పిర్యాధుల మేరకు బీఆర్ఎస్ నాయకుడు తారక రామారావుపై నల్గొండ పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. పదో తరగతి తెలుగు పరీక్ష లీకేజి కేసుకు సంబధించి ఎటువంటి సంబంధం లేనప్పటికి తారక రామారావు తమపై సామాజిక మాధ్యమంలో దుష్ప్రచారం చేశారని వారు ఆరోపించారు.

**DESK**

**RYTHU BHAROSA:**

తెలంగాణలో 4 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు నిన్నటి నుంచి రైతు భరోసా నిధులు వారి ఖాతాలో జమ అవుతున్నట్లు, 4 ఎకరాలు పైనున్న రైతులకు ఈ నెలాఖరు లోగా వారి ఖాతాలకు నిధులు జమ అవుతాయి.

**DESK**

**CUET-UG:**

మే నెల నుంచి ఉమ్మడి విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష ( CUET UG) పరీక్షలకు కరెక్షన్ విండో ఎల్లుండి రాత్రి 11 గంటల 50 నిమిషాల వరకు తెరిచి ఉంటుంది. ఈ లోపుగా అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు , తల్లి పేరు , పదో తరగతి లేదా ఇతర వివరాలు , 12వ తరగతి వివరాలు , పుట్టిన తేదీ, జెండర్, క్యాటగిరి, సబ్ క్యాటగిరి, ఫోటోగ్రాఫ్, సంతకం, పరీక్షకు కేంద్రానికి నగరం , శాశ్వత, తాత్కాలిక చిరునామా మొదలైన వివరాలలో అవసరమైన మార్పులు చేసుకోవచ్చు.

DESK

**IPL:**

ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా కోల్కత్తా నైట్ రైడర్స్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ ఈ రాత్రి 7:30 నిమిషాలకు గౌహతిలో ప్రారంభమవుతుంది.

NSD

**RICE:**

హుజుర్ నగర్ లో ఉగాది పండగ సాయంత్రం రేషన్ కార్డు దారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపణిని ప్రారంభిస్తారు. 1వ తేది నుంచి అమలులోకి వచ్చే ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో అమలవుతుంది.

**DESK**

**LS-JOSHI:**

ఆహార కల్తీ ఫిర్యాదుల పైన ప్రభుత్వం కఠినమైన, సత్వర చర్య తీసుకుంటుందని కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. లోక్ సభలో ఈరోజు అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ... ఆహారం కల్తీ గురించి ఫిర్యాదులు అందిన వెంటనే ప్రభుత్వం దర్యాప్తు జరుపుతుందని, మనుషులు తినవలసిన ఆహారం కాదని గుర్తించిన యెడల కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

NSD

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.



**LS- VAISHNAV:** Electronics and IT Minister Ashwini Vaishnaw has said that the Government has blocked one thousand 410 gaming sites under the IT intermediary rules after the reports of the Indian Cyber Crime Coordination Centre (I4C). Replying to supplementaries in the Lok Sabha today, Vaishnaw said betting and

gambling are part of the State list and the State governments have the power to make a legislative framework for it. (NSD) 6

**LS-JOSHI:** Food and Public Distribution Minister Pralhad Joshi has said that the government takes strict and prompt action against complaints of food adulteration. Replying to supplementaries in the Lok Sabha today, Joshi said the government conducts inquiries as soon as it receives complaints of food adulteration and also carries out criminal proceedings if food items are not fit for human consumption. He said that for the testing of various food commodities, FSSAI has 242 laboratories, four referral laboratories across the country and also Mobile Food Testing Laboratories. He said that the Government uses social media extensively to make people aware of food adulteration. (NSD) 9

**CUET UG:** The correction window for the Common University Entrance Test (CUET UG) starting from May will be opened for students until till 11:50 pm. According to National Testing Agency (NTA), candidates can change or modify their details including, their name, Father's name, Mother's name, Class 10 / equivalent details, Class 12 / equivalent details, date of birth, gender, category,. sub-category/PwD/PwBD, photograph, signature and city preference based on their permanent or temporary address between the above-mentioned dates. However, candidates cannot change their mobile number, e-mail address, address and emergency contact number.(DESK) 9

**IPL:** As part of IPL 2025, a match between Kolkata Knight Riders and Rajasthan Royals is scheduled to take place today. The match will begin at 7:30 PM in Guwahati. DESK 2

**WEATHER:** Dry weather is likely to prevail in Telangana during the next seven days, Meteorological Centre said today. It said maximum temperatures are likely to rise by 2 3 degrees Celsius in the state during the next three days. (DESK) 3



**CM-SIT:** Chief Minister Revanth Reddy announced that a Special Investigation Team (SIT) would be formed to prevent and prohibit online betting, which has become an international crime. Speaking in the Assembly today, the Chief Minister asserted that strict action would be taken against online betting, rummy, and gutka consumption. He also emphasized the need to amend the punishments for such

offenses. Revanth Reddy warned that anyone involved in online betting crimes would face severe consequences. (DESK) 7

**ASSEMBLY- BHUBHARATHI:** Deputy Chief Minister Bhatti Vikramarka stated in the Assembly that the people gave the Congress party power to repeal the "draconian" Dharani law, and in its place, they introduced the Bhu Bharati system. During a discussion on the Bhu Bharati initiative, Bhatti Vikramarka said that the land belongs to the tiller is the ideology of armed struggle and it is in that spirit that the Congress government is giving rights to the people over the land. He emphasized that the Dharani law, which could strip away land rights with just a single signature, was scrapped and replaced with the Bhu Bharati Act. Revenue Minister Ponguleti Srinivas Reddy added that the new law was formulated through extensive consultations and implemented using a scientific approach, reflecting the people's aspirations. (MSL) 11

**ASSEMBLY-WALKOUT:** BRS member Taraka Rama Rao's remarks in the Assembly alleging that Congress leaders were taking commissions for executing works sparked a heated debate. His comments led to a significant uproar in the House. Taraka Rama Rao alleged that contractors across the state were paying 30% commissions for the works they undertook. His remarks drew objections from Deputy Chief Minister Bhatti Vikramarka and other ruling party members. The Deputy CM demanded that KTR either provide evidence to substantiate his claims or issue an apology. Subsequently, Speaker Gaddam Prasad Kumar ordered the removal of KTR's comments from the Assembly records. In protest, BRS members staged a walkout. (MSL) 9



**KTR-CASE:** Nalgonda police have registered two cases against BRS leader Taraka Rama Rao based on separate complaints filed by Nakirekal Municipal Chairperson Rajitha and another individual named Srinivas. They alleged that despite having no connection to the Class 10 Telugu exam paper leak case, false propaganda was carried out against them on social media. (DESK) 5

**RYTHU BHAROSA:** In Telangana, The Rythu Bharosa funds have been credited to the accounts of both new and existing farmers with landholdings of up to four

acres starting yesterday. For farmers owning more than four acres, the funds will be credited to their accounts by the end of this month. (DESK) 4

**RICE:** Chief Minister Revanth Reddy will inaugurate the distribution of fine rice to ration card holders on the evening of Ugadi in Huzurnagar. Starting from April 1st, this program will be implemented across all ration shops in the state.(DESK)3

**DMHO:** Sangareddy District Collector Kranti Valluru has directed the District Medical and Health Officer (DMHO) to terminate Dr. Azmanaj, a gynecologist at Zaheerabad Area Hospital, after an inquiry revealed that she was referring pregnant women to private hospitals. The Collector also instructed the issuance of show-cause notices to two doctors from the Daulatabad and Malchalma Primary Health Centers for negligence in providing medical services. (PTC-SR) 6

**UTTAM- ASSEMBLY:** Minister Uttam Kumar Reddy stated that a vigilance report has been received regarding the Medigadda Barrage. Speaking in the Assembly today, he said that further focus on repairs would be given after the final report from the National Dam Safety Authority (NDSA) is submitted. The minister highlighted severe flaws in the design, construction, and maintenance of the Kaleshwaram barrages. He described the SLBC tunnel accident as unfortunate and assured that rescue operations were being carried out with the involvement of world-class experts. However, he emphasized that the tunnel incident was only a temporary setback and reaffirmed the government's commitment to completing the SLBC works with sincerity. (DESK) 10



**CM- BYELECTIONS:** Chief Minister Revanth Reddy dismissed the speculations about by-elections in the state. Speaking in the Legislative Assembly, he pointed out that while the BRS had appointed defectors as ministers, the Congress had not given any positions to those who joined their party. He also reminded that the matter is currently under the jurisdiction of the Supreme Court. (DESK) 5

**PROCESSION:** In view of the procession to be organised on the occasion of Sri Rama Navami this year in the limits of Afzalgunj and Sultan Bazaar, the Hyderabad Police have carried out a route inspection today. The procession will be held for Begum Bazaar Chatri to Hanuman Vyamshala in Koti. The inspection was

carried out in anticipation to smooth passage of processions without any hindrance and for necessary arrangements by all departments concerned. (DESK) 6

**MOU**: Cisco has signed an MoU with the government to provide skill training at the Skill University in Hyderabad. Representatives from Cisco met with Chief Minister Revanth Reddy at the Assembly Committee Hall to discuss the agreement. Minister Sridhar Babu, Chief Secretary Shanti Kumari, and other senior officials were also present. (PN) 4

**COLLAPSED:** At least six people are feared dead after a six-story building under construction collapsed in Bhadrachalam, Bhadradri Kothagudem district. The building, located near the Super Bazaar Center, had its slab construction completed up to six floors but was left unfinished. It suddenly collapsed this afternoon. Police rushed to the scene and initiated rescue operations. Personnel are using excavators to clear the debris. An official statement on the number of casualties is yet to be released. (PTC/B.KGM) 6

**BILL:** The Legislative Council has approved the Panchayati Raj Amendment Bill 2025, which was introduced to bring reforms to the Panchayati Raj system. The bill was presented by Sitakka, the Minister for Panchayati Raj and Rural Development. (DESK) 3

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 26TH MAR, 2025**

**JNR:HR** **(Released at 17:25)** **PAGE NO: 05**

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy announced that a Special Investigation Team (SIT) would be formed to prevent and prohibit online betting, which has become an international crime.
2. BRS member Taraka Rama Rao’s remarks in the Assembly alleging that Congress leaders were taking commissions for executing works sparked a heated debate.
3. At least six people are feared dead after a six-story building under construction collapsed in Bhadrachalam, Bhadradri Kothagudem district.
4. Maximum temperatures are likely to rise by 2 to 3 degrees Celsius in Telangana during the next three days.

**ORDER**

CM SIT (BYTE) – LS VAISHNAV (BYTE) – ASSEMBLY WALKOUT – ASSEMBLY BHUBHARATHI – UTTAM ASSEMBLY – CM BYELECTION -

**BREAK**